అధికారులు, ప్రజాప్రతినిధుల పర్యటన

బాలానగర్: దీన్‌దయాల్‌నగర్‌లో ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ డీఈ శంకర్, ఏఈ రాధాకృష్ణ, బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గతంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 25 లక్షల నిధులను మంజూరు చేశారని పనులు త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా బస్తీలో ఉన్న మెయిన్‌రోడ్డు పూర్తయ్యిందని 32 సబ్‌లైన్లు, సీసీ రోడ్డు పెండింగ్‌లో ఉందని వాటికి కూడా అంచనాలు తయారు చేయాలని కోరారు. అనంతరం బస్తీప్రతినిధులు, దీన్ దయాల్‌నగర్ అధ్యక్షుడు మహేందర్, సీనియర్ నాయకుడు సతీశ్‌తో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ను కలిశారు. ఈ సందర్భంగా త్వరలోనే బస్తీని సందర్శించి నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీనిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు కాసుల మహేందర్, జనరల్ సెక్రటరీ హరిప్రసాద్, సాయిలు యాదవ్, నాగరాజ్, అశోక్, విజయ్, భాస్కర్‌రెడ్డి, బసవరాజ్, భాగయ్య తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ నుంచి కూకట్‌పల్లి వరకు సర్వీస్ రోడ్డు వేయాలి


జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఏకాంత్ గౌడ్ తదితరులు

ఆల్విన్‌కాలనీ: జేఎన్‌టీయూ నుంచి కూకట్‌పల్లి వరకు సర్వీస్ రోడ్డు వేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకుడు ఏకాంత్ గౌడ్ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఎన్‌టీయూ నుంచి కూకట్‌పల్లి వరకు ముంబై హైవే రోడ్డును ఆనుకొని ఉన్న సర్వీస్ రోడ్డులోని కరెంట్ పోల్స్, షాపింగ్ మాల్స్ వారు ఏర్పాటు చేసిన అక్రమ పార్కింగ్‌ను తొలగించి సర్వీస్ రోడ్డు వేస్తే ట్రాఫిక్‌కు శాశ్వత పరిష్కారం లభించినట్లు అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జితేందర్, డివిజన్ సీనియర్ నాయకులు బొట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు


సర్టిఫికెట్లతో విద్యార్థులు, అరుణ అశోక్

ఆల్విన్‌కాలనీ: శ్రీ సాయి అలేఖ్య సంస్థ ఆధ్వర్యంలో నవంబర్ 14 చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకుని కేపీహెచ్‌బీ యూపీఎస్ డీఎల్ సెంటర్‌లో సోమవారం బాల ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నేటి సమాజంలో 'బాలికలు ఎలా ఉండాలి' అనే వ్యాసరచన, వక్తృత్వ పోటీలను విద్యార్థులకు నిర్వహించి ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సాయి అలేఖ్య సంస్థ వ్యవస్థాపకురాలు అరుణ అశోక్, ప్రధానోపాధ్యాయురాలు మీనా రాజకుమారి, ఉపాధ్యాయులు అనురాధ తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ, పైపులైన్లు ఏర్పాటు చేయాలి


ఎమ్మెల్యే కృష్ణారావుకు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ సబిహా బేగం

మోతీనగర్: బస్తీకాలనీలో భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పైపులైన్లు ఏర్పాటు చేయాలని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా బేగం కోరారు. ఈమేరకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడంతో పాటు త్వరలో ఆయా శాఖా అధికారులతో సమావేశమై ప్రణాళికలు రూపొందించి తక్షణమే నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మోతీనగర్: విద్యుత్ మరమ్మతుల కారణంగా ఈనెల 12న (నేడు) పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రాకేశ్ గౌడ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు వివేకానంద నగర్, పర్వత్‌నగర్, ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతాల్లో, అల్లాపూర్ 11 కేవీ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి 12 గంటల వరకు గాయత్రినగర్, జ్యోతినగర్, చంద్రగార్డెన్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

వినాయక ఫీడర్ పరిధిలో..

ఆల్విన్‌కాలనీ: 11 కేవీ వినాయక ఫీడర్ పరిధిలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆ శాఖ అధికారులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు శాతవాహననగర్‌లో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

నిరుపేద వైద్య విద్యార్థినికి ఆర్థిక సాయం


గౌతమికి ఆర్థిక సాయం అందజేస్తున్న కారంకి గ్రూప్ నిర్వాహకులు

కూకట్‌పల్లి: సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెంపటి గ్రామానికి చెందిన నిరుపేద వైద్య విద్యార్థిని శిగ గౌతమికి కారంకి మ్యాట్రిమోని, కారంకి ఫౌండేషన్ గౌడ్, గౌడ్స్ హెల్పింగ్ హ్యాండ్స్, జై గౌడ సేన సభ్యులు అండగా నిలిచారు. వారు సేకరించిన లక్ష రూపాయాలను కూకట్‌పల్లిలోని కారంకి మ్యాట్రిమోని కార్యాలయంలో సోమవారం శిగ గౌతమికి అందజేశారు. కార్యక్రమంలో కారంకి వెంకట శివ నారాయణ గౌడ్, బొర్రా వెంకట రామకృష్ణ గౌడ్, ఉంద్రకొండ గంగాధర్‌రావు గౌడ్, మోర్ల కామేశ్‌గౌడ్, మోర్ల శివరాం గౌడ్, కారంకి సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు.


హరిహర క్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు

ఆలయాల్లో కార్తీక సందడి

కార్తీక మాసం రెండో సోమవారం సందర్భంగా ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొన్నది. భరత్‌నగర్‌కాలనీలోని హరిహర క్షేత్రంలో అర్చకులు కృష్ణ సూరి సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5 నుంచే సామూహిక అభిషేకాలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాల్గొన్నారు. సాయంత్రం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే కూకట్‌పల్లిలోని శివాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీకమాసంలో శివారాధన చేస్తే ఎంతో పుణ్య ఫలితం ఉంటుందన్నారు.

కూకట్‌పల్లి / మూసాపేట


శివాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

హక్కులకు భంగం కలిగించేలా వివరాల సేకరణ

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


సర్వే అధికారులను ప్రశ్నిస్తున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి: గోప్యత హక్కులకు భంగం కలిగించేలా సర్వే పేరిట వివరాలు సేకరిస్తున్నారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. తన నివాసానికి సర్వే అధికారులు సోమవారం వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గతంలో ప్రతిపక్షంలో ఉన్న రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేను వ్యతిరేకిస్తూ నోటికొచ్చినట్లు మాట్లాడారని సంబంధిత వీడియోను అధికారులకు చూపించి, సర్వే ఎందుకు చేపడుతున్నారని ప్రశ్నించారు. గోప్యత హక్కులకు విరుద్ధంగా ఆస్తులు, అంతస్తులు, వాహనాలు తదితర స్థిర, చర ఆస్తుల వివరాలు ఎలా సేకరిస్తారని నిలదీశారు. గడువులోగా సర్వే పూర్తి చేయాలనే ఆత్రుతలో తప్పులు దొర్లే ప్రమాదం ఉందన్నారు. ప్రజలకు సరైన న్యాయం జరిగేలా వివరాలు నమోదు చేయాలని సూచించారు. ముందుగా ప్రజాప్రతినిధుల కంటే ప్రజల వివరాలు సేకరించాలని సూచించారు. సర్వే పేరిట అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

సమగ్ర సర్వేకు సహకరించాలి


ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ వివరాలు నమోదు చేస్తున్న జీహెచ్‌ఎంసీ డీసీ కృష్ణయ్య, అధికారులు

ఆల్విన్‌కాలనీ: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రతిఒక్కరూ సహకరించాలని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కోరారు. వివేకానందనగర్ సప్తగిరికాలనీలోని తన ఇంటి వద్ద డీసీ కృష్ణయ్య, జీహెచ్‌ఎంసీ అధికారులు సోమవారం తన కుటుంబ వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుల గణన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల, ప్రజలకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ఆధార్, బ్యాంక్ ఖాతా, మొబైల్ నెంబర్‌తో పాటు స్థిరాస్తి, వాహనాల వివరాలు, తీసుకున్న రుణాలు అన్ని వివరాలు సేకరించి ప్రభుత్వానికి అందజేస్తారన్నారు. దీనిద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందే అవకాశం ఉంటుందన్నారు. అధికారులు పకడ్బందీగా సర్వే చేపట్టాలని సూచించారు. ప్రజలు కూడా అధికారులకు వాస్తవాలు మాత్రమే చెప్పాలని అప్పుడే సరైన కుల జాబితా రూపొందుతుందని కోరారు.


మాజీ సీఎం కేసీఆర్‌తో కార్తీక్‌రావు

మర్యాదపూర్వక కలయిక

కూకట్‌పల్లి: శేరిలింగంపల్లి బీఆర్ఎస్ యువజన నాయకుడు రావు కార్తీక్ రావు ఎర్రవల్లిలోని వ్యవసాయం క్షేత్రంలో మాజీ సీఎం కేసీఆర్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి, ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కూకట్‌పల్లి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు 27 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 9 లక్షల 45 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకుని బిల్లులు కట్టలేని పరిస్థితుల్లో ఉన్నవారు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందాలన్నారు. ఇది నిరంతరం కొనసాగే పక్రియ అని తెలిపారు. కార్యక్రమంలో మూసాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

సాంస్కృతిక వైభవాన్ని పెంపొందిస్తున్న కేంద్రీయ విద్యాలయాలు

రసూల్‌పురా: ప్రధాని మోడీ ఆలోచనలకు అనుగుణంగా కేంద్రీయ విద్యాలయాలు విద్యార్థుల్లో ప్రతిభ, సృజనాత్మక, కళలు వెలికితీస్తూ రాష్ట్ర ఏక్తా పర్వ్ ద్వారా వైవిధ్యమైన దేశ సాంస్కృతిక వైభవాన్ని పెంపొందిస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాల్లో భాగంగా తిరుమలగిరి కేంద్రీయ విద్యాలయంలో జరిగిన రాష్ట్రీయ ఏక్తా పర్వ్ కార్యక్రమాన్ని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కేంద్రీయ విద్యాలయం ఒక శక్తివంతమైన మినీ ఇండియా లాంటిదన్నారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయాలు అన్ని సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ఉంటాయన్నారు. కేంద్రీయ విద్యాలయ సంఘటన్ కమిషనర్ నిధి పాండే, భారత ప్రభుత్వ పాఠశాల విద్య విభాగం కార్యదర్శి ఐఏఎస్ సంజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం జయంతి


నివాళులర్పిస్తున్న పీసీసీ లీగల్ సెల్ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.కె. జావిద్ ఆలీ


వేడుకల్లో హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు, తదితరులు

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీ, బాలానగర్ బాయ్స్- 1లో దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ జితేందర్, నర్సింహులు, ఉపాధ్యాయులు చంటి, విశాలవాణి, సతీశ్, శరణ్య, వాసు, నర్సింహ, హబీబ్, వెంకటేశం, శ్రీనివాస్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మోతీనగర్: నేషనల్ ఎడ్యుకేషన్ డే సందర్భంగా అబుల్ కలాం ఆజాద్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ లీగల్ సెల్ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.కె. జావిద్ ఆలీ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా కలాం ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన హయాంలో అనేక విద్యా సంస్కరణలు చేపట్టారని కొనియాడారు. ప్రతిఒక్కరూ చదివినప్పుడే ఆ దేశం, ఆ కుటుంబం, రాష్ట్రం బాగుంటుందని ఆయన పేర్కొనేవారని తెలిపారు.


వేడుకల్లో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీ విద్యార్థులు

ముసాపేట్, అల్లాపూర్ డివిజన్లలో సమగ్ర సర్వే షురూ


మోతీనగర్‌లో సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లు


శ్రీవివేకానందనగర్‌లో..

మోతీనగర్: మూసాపేట, అల్లాపూర్ డివిజన్లలో సమగ్ర కుల సర్వే సోమవారం ప్రారంభమైంది. అల్లాపూర్ డివిజన్‌లో 282 మంది ఎన్యుమరేటర్లకు ఒక్కొక్కరికీ సుమారు 150 ఇండ్లు కేటాయించగా ఇంటింటికీ తిరుగుతూ వివరాలు నమోదు చేసుకున్నారు. తప్పల్లేని వివరాలను సంబంధిత ఉన్నతాధికారులకు అందజేయాలని వార్డు సర్వే అధికారి రంజిత్, ప్రసాద్ తెలిపారు. అదేవిధంగా మూసాపేట డివిజన్ మోతీనగర్ పరిసర ప్రాంతాల్లో 128 మంది ఎన్యుమరేటర్లు ఇళ్లకు వెళ్లి యజమానులతో పాటు కుటుంబ సభ్యులు వివరాలు సేకరించారు. ఇదిలాఉంటే కొంతమంది తమ వివరాలు అందించేందుకు ఇష్టపడడం లేదని ఎన్యుమరేటర్లు పేర్కొంటున్నారు.

జేఎన్‌టీయూహెచ్ జూడో సౌత్, వెస్ట్ జోన్ జట్ల ఎంపిక


జట్ల ఎంపికలో పాల్గొన్న జేఎన్‌టీయూహెచ్ విద్యార్థులు

కేపీహెచ్‌బీకాలనీ: జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీలోని ఇండోర్ స్టేడియంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూడో హాల్లో మెన్ అండ్ ఉమెన్ సౌత్, వెస్ట్ జట్లను సోమవారం ఎంపిక చేశారు. సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో సెలెక్షన్లు చేపట్టారు. ముఖ్య అతిథిగా జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ట్రెజరర్ కైలాష్ యాదవ్, తెలంగాణ హ్యాండ్ బాల్ సెక్రటరీ శ్యామల పవన్‌కుమార్, జేఎన్‌టీయూహెచ్ సుల్తాన్‌పూర్ ప్రిన్సిపాల్ నరసింహ నాయక్, ఇతర ఫిజికల్ డైరెక్టర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ నెల 20 నుంచి 30 వరకు ఎల్ఎన్ సిటీ యూనివర్సిటీ, భోపాల్, మధ్యప్రదేశ్‌లో జరిగే సౌత్ వెస్ట్ టోర్నమెంట్‌లో జేఎన్‌టీయూహెచ్ జూడో జట్లు పాల్గొనున్నట్లు వారు తెలిపారు.

డ్రైనేజీ లైన్లు మార్చాలని వినతి


హెచ్‌ఎండబ్ల్యూఎస్అండ్ ఎస్‌బీకి వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్‌లో నెలకొన్న పలు సమస్యలు సమస్యలు పరిష్కరించాలని డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు కోరారు. ఈమేరకు హెచ్‌ఎండబ్ల్యూఎస్అండ్ ఎస్‌బీ ప్రభాకర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనాడుకాలనీ, విశాల్ టవర్స్ నుంచి కూకట్‌పల్లి శ్మశాన వాటిక మెడికల్ సొసైటీ వరకు సీవరేజ్ లైన్లు నిర్మించాలని అలాగే వివేకానందనగర్ కాలనీలో, రిక్షాపుల్లర్స్ కాలనీ, రామకృష్ణ నగర్, కుమ్మరి బస్తీ, వీవీనగర్‌కాలనీ అపార్టుమెంట్లలోని మురుగునీరు తరచుగా రోడ్డుమీద పొంగి ప్రవహిస్తున్నదని త్వరగా లైన్లు మార్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరానన్నారు.

ఓయూలో సదర్ సమ్మేళనం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో సదర్ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యఅతిథులుగా అరవింద్ కుమార్‌యాదవ్, వెంకటస్వామి, జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్, నక్క శ్రీశైలంయాదవ్, బొల్లు నాగరాజుయాదవ్, తుమ్ నవీన్‌యాదవ్, అక్బర్ పాల్గొన్నారు.

సమతానగర్‌లో క్రీడా పోటీలు


పోటీల్లో కాలనీ చిన్నారులు

ఓల్డ్‌బోయిన్‌పల్లి: నవంబర్14 న జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పాత బోయినపల్లి సమతానగర్‌లో సోమవారం 14 ఏళ్లలోపు బాలబాలికలకు క్రీడా పోటీలు నిర్వహించారు. లెమన్ అండ్ స్పూన్ రేస్, స్లో సైక్లింగ్, ఉపన్యాసం, వ్యాసరచన, టగ్ ఆఫ్ వార్, బాల్ ఇన్ ద బాస్కెట్ వంటి పోటీలు నిర్వహించారు. దాదాపు 50 కి పైగా మంది బాల బాలికలు పాల్గొని క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. కాలనీ మహిళా విభాగం సదాలక్ష్మి, ప్రమీల, ఝాన్సీ, స్రవంతి, మీనాక్షి, కిరణ్మయి, సుధా తదితరుల ఆధ్వర్యంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు లోహిదాస్, కార్యదర్శి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు రాంచందర్‌రావు, సహాయ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, సహాయ కోశాధికారి పీటీవీ రామకృష్ణ, యువజన విభాగం పర్యవేక్షణలో నిర్వహించారు. విజేతలకు బాలల దినోత్సవం రోజు బహుమతులు ప్రదానం చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

ఆయ్యప్ప ఆలయంలో పూజలు


భిక్ష కార్యక్రమంలో కార్పొరేటర్ సబిహా బేగం తదితరులు

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్‌లోని శ్రీ వివేకానందనగర్‌లోని హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయ ఆవరణలో గురుస్వామి ఎల్లరాము యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం పూజలు నిర్వహించి భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు. అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా బేగం భిక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాము యాదవ్ యేటా స్వాములకు భిక్ష ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బొల్లు శ్రీనివాసరావు, రోణంకి జగన్నాథం, సంజీవ రెడ్డి, రవీందర్‌రెడ్డి, యోగిరాజ్, నరహంహ, లక్ష్మి, రోశయ్య, కుమారస్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.